ఓమ్

శ్రీ శ్రీ శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతులు

శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారి

జీవిత చరిత్ర - బుఱ్ఱకథ

ది [23] 20-3-75 శిల్వరి జూబిలీ

శుభసమయమున

మద్గురుదేవుల - పాదపద్మములకు సమర్పణ

రచన:

స్వామిభక్తులు - సోదరి - లక్ష్మీకాంతమ్మ

యీదర.

నూజివీడు తాలూకా, కృష్ణాజిల్లా.

ఓమ్



శ్రీ శ్రీ శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య
విద్యాప్రకాశానందగిరి స్వామివారు

ఓమ్



శ్రీ శ్రీ శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య
విద్యాప్రకాశానందగిరి స్వామివారు

ఓమ్

శ్రీశ్రీశ్రీ శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి

జీవితచరిత్ర - బుఱ్ఱకథ

అష్టోత్తరం - పాటలు

ది [23] 24-3-75 శిల్వరి జూబిలీ శుభసమయమున మద్గురు
దేవుల - పాదపద్మములకు సమర్పణ

రచన

స్వామి భక్తులు - సోదరి - లక్ష్మీకాంతమ్మ

నూజివీడు-తాలూకా
యీాదర
కృష్ణా - జిల్లా

విజ్ఞప్తి

జగజ్జేతేశ్వరులుగా వెలుగుచున్న ఘన స్వరూపులగు స్వప్రేశ్వరుని కృపచేతను, లోకపావనా తత్పరులగు మహర్షి పుంగవుల కరుణ చేతను, సద్గురు దేవులు దివ్యాను గ్రహము చేతను, దైవాత్మ స్వరూపులు దైవకార్య నిరతులు దైవార్పిత హృదయులగు ప్రియాత్మ బంధువులకు మా విజ్ఞప్తి యేమనగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వర సువర్ణముఖి నదీ సమీపమున గల శ్రీశుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతులగు శ్రీ గురుదేవులు శ్రీశ్రీశ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాముల వారిచే వ్రాయబడిన గీతామకరందము అను గ్రంథము మా ఆత్మీయ సోదరి దగ్గర చూచి మనంబు యెంతయో ఆనందమొంది శ్రీ గురుదేవులను గలంది గ్రంథము చూడగా పండితులకు పామరులకు మనంబు మారి కర్మ భక్తి జ్ఞానోదయంబగునట్లు ఆ మహర్షి రచించిన రచనలకు యెంతయో విస్మయమొందితిని. కాని అప్పటికి శాస్త్రములందుగాని, గీతా సాంఖ్యము గాని పరిచయము లేనందున, ఆనందమే కాని అర్థము గ్రాహ్యము కాక పోయినా గురుదేవులను స్మరించుచు, దినచర్యగా చదువు చుండగా సద్గురు దేవులు దివ్యాను గ్రహముగా గీతయందు ఆసక్తి జనించెను. కొంత భావగ్రాహ్యమయ్యెను. మరల కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా నూజివీడు పట్టణ పౌరులు స్వాములవారిచే 60 యువ గీతాయజ్ఞము జరిపించగా గీతామకరంద పరిచయముచే స్వామివారి దర్శనము చేయవలెనని నిర్ణయము ఆ పవిత్ర అమృత వాక్కు సుధారసము గ్రోలితిని. నూజివీడు పరిసర బహు ప్రజానీకము, పిల్లలన్నట్లు భ్రమర కీటక న్యాయముగా బహు ప్రజా మనంబునూరి కాల కాలిక శ్రీ పురుష సహితము ప్రతి ఒక్కరు చేత గీతాపారాయణ మేర్పడెను ఆ సుదిన సమయమున మా సోదర కుటుంబ సహితముగ మా ఆధ్యాత్మిక పరివేదనా జిజ్ఞాసను సవినయముగా స్వామివారికి విన్నవించగా పరమ దయాళువులగు సద్గురు దేవులు దివ్యజ్ఞానము ప్రసాదించిరి. అట్లే స్వామిని విశ్వారాధ్య దైవముగా సేవించు చుండగా మా సోదరులు స్వామి అనుగ్రహముగా స్వామి జీవిత చరిత్ర సోదరులయిన శ్రీ బ్రహ్మచారి గోపాల్‌గారు వ్రాసిన చరిత్ర చూచి శ్రీ గురుదేవులు జీవిత చరిత్ర బుర్ర కథగా వ్రాయవలెనని పరిచితయగు ఆత్మీయసోదరిని కలుపుకుని స్వామి జీవిత చరిత్ర అష్టోత్తరము, పాటలు వ్రాసియుంచి విజ్ఞప్తి వ్రాయ కోరగా స్వామి అనుగ్రహముగా బుద్ధికందినంత వ్రాయనైనది. కావున ప్రియాత్మ బంధువులైన పాఠకులు యిందు పొరపాటు లేవైనా వున్న యీవుపాధిని యని సారాంశము వున్న గురుదేవులదని గ్రహించ ప్రార్థన.

క. సుశీలాదేవి.

ఓం

ఓమ్ తత్ సత్

ఓమ్ ఓమ్ ఓమ్.

ఓమ్ నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా
సంప్రదాయ కర్తృభ్యో వంశ ఋషిభ్యో
మహద్భ్యో నమో గురుభ్యః

శ్లో॥ ఓం. గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవేనమః

శ్లో॥ ఓం హేమద్గురుం మహాయోగి పాహిమాం భక్త
వత్సలా
త్వమేవ మహాయోగి. సర్వం సర్వత్ర సర్వదా॥

శ్లో॥ ఓం యుక్తాహార విహారాయ. విరక్త ఫలవాశినే
మలయాళీయ శ్రీరాయ బ్రహ్మనిష్ఠాయతే నమః

శ్లో॥ ఓం సచ్చిదానందరూపాయ. జ్ఞానవైరాగ్య దాయినే
ఆనందానంద శిష్యాయ. రామయోగీయ తేన్నమః

శ్లో॥ ఓం విద్యావస్త్రైక కంఠాయ నిర్మలాయ చిదాత్మనే
జ్ఞానోత్తమాయ శ్రీ విద్యానందస్వామి యతే
న్నమః

శ్లో॥ ఓం ఓంకార గర్భ్య మారూఢాయ
అద్వైతామృత సుబోధకాయ
విలదావ ప్రోందయ వివాహాయ
మద్గురు విద్యా ప్రకాశాయనమః

ఓమ్ శ్రీ శ్రీ శ్రీ సీతా పధూత మహాయోగినీ జై జై
శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మభూత సద్గురు మలయాళీ స్వాముల వారికి జై. జై.

శ్రీ శ్రీ శ్రీ మత్ పరమహంస రామయోగీ — జై జై
శ్రీ శ్రీ శ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య విద్యానందగిరి స్వామికి జై జై

శ్రీ శ్రీ శ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్య విద్యాప్రకాశానందగిరి స్వామికి జై జై

ఓం సహనావవతు — సహనౌభునక్తు
సహవీర్యం. కరవావహై
తేజస్వినావధీత మస్తు
మావిద్విషావహై
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తల్లి! అకాల ఎవరివలో స్వాములకు జై జైలు కొడ్తు చున్నావు బాగానే వుందికాని యీ ఆశ్రమాని జై కొట్టిన స్వాములు వారికేమి. మొన్ననే చెప్పట్లు గురు... ఆ మారదాను కృష్ణాజిల్లా లో మన్న నాలవిమలా లేదు 18 రోజులు గీతాయజ్ఞము చేసినాము కదా. ఆ స్వాములు వారేవా రిటు

అక్క: అవును చెల్లీ 18 రోజులు 18 అధ్యాయములు గీతా యజ్ఞము జరిపి, గీతా అమృతమైన బోధా ప్రవాహముతో పండితుల నుండి పామరుల వరకు వుర్రూతలూగించిన స్వాముల వారు వీరే

చెల్లి: అమ్మగారూ, వీరు సామాన్యులుగారన్న మాట అయితే వీరి జీవిత చరిత్ర వినాలనే కుతూహలముగా వున్నది నీకు తెలిసినంతవరకు కాస్త వివరించు.

అక్క: అలాగే, వారి దివ్యమైన చరిత్ర వున్నది వున్నట్లుగా వివరము వర్ణించే శక్తి లేకపోయినా మన బుద్ధికి అందినంతగా కథారూపముగా చెప్పుకుందాము.

చెల్లి: సరే అలాగే, అయితే యిక మొదలు పెట్టు.

జగత్ జానేశ్వరులుగా వెలుగుచున్న సచ్చిదానంద ఘనస్వరూపమగు పరమేశ్వరుని కృపచేతను, మహర్షి పుంగవుల కరుణచేతను, సద్గురుదేవులదివ్యానుగ్రహము చేతను" సద్గురుదేవులగు శ్రీ శ్రీ శ్రీ మత్ పరమహంస పరివ్రాజకాచార్యులగు శుక బ్రహ్మాశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారిపాదపద్మములకు వందనమాచరించి, కథను మొదలు పెట్టుదాము.

చెల్లి: సరే వందనముతో పాట ప్రారంభము చేయి.

(పాట)

శుక బ్రహ్మాశ్రమవాసీ, బ్రహ్మఋషి వందనమయ్యా
విద్యానంద " మా " వందనమయ్యా, విద్యానంద " తను ధన
మన ప్రాణములు యివిగో దయతో " గైకొను
సద్గురువర్యా. ॥శు॥

1. మహర్షి సద్గురువులయోగి స్వాములు మహిలో చేసిన
తపము ఫలించిది.
మహాత్మునీ, దర్శనమాయె, మహదానందము మాకందరకు ॥శు॥

2. కర్మయోగ, భక్తియోగ, జ్ఞానము, యోగము, కరుణతో
మాకు, నొసగుమయా।
కరుణామయ నీ దయ మాపై, కల్గుట మా! భాగ్యమయా ॥శు॥

3. జ్ఞాన విజ్ఞానము తెలియని మాకు, గీత ప్రబోధము
చేసితిరి
మాయావిధి పురిగీతాయజ్ఞము, హృదయ జ్యోతిని
నిలచెనుగా. ॥శు॥

4. వాసిగాను యాదగిరి పురిదాసుల అభయముల నెర
వేర్చుమయా।
భాసురముగ ఆ పరమేశ్వరుడిల భక్తుల బ్రోవగ ఉంచెను
మిమ్ముల. ॥శు॥

(విఘ్నేశ్వర – సరస్వతి ప్రార్థన)

రగడ = తిందానా – తిందాన, తిందాన.

ఈశ్వరతనయా – విఘ్నేశ్వరా ॥తిం॥
శ్రీ గణనాయక – సిద్ధి వినాయక ॥తిం॥
పార్వతి తనయా – పాపవినాశక ॥తిం॥
పరాపరములకు – ప్రథమ పూజ్యుడా ॥తిం॥
మస్తకంబుతో – మరిదాసోహము ॥తిం॥
రచయిత కవులను – రంజింపజేయుము ॥గం॥
అమ్మా అమ్మా – ఆది సరస్వతి ॥తిం॥

రగడ = ఆధ్యాత్మికోద్యమమా – అది భారతి ||రం||
ఆ పరవిద్యకు – ఆదివారధి ||రం||
ఆర్యులను నా – తిమ ధన మనము ||రం||
వారెట్టిన మనమున – శరమునవిల్చి ||రం||
ఆత్మ విద్యకూ – సుప్రకాశిని – ఆదరించు తల్లి!

(1 వ ప్రారంభము)

రగడ = ఓ గురుదేవా (శ్రీ) గురుదేవా – ఓమ్ గురుదేవా,,
బోధగురువు – కారణగురువు – పరమగురువరా ||ఓ||
తిమధనమనముల ప్రాణమువిడిన కోశముకోరామయ్యా ||ఓ||
నీదు చరితమును [illegible] తెల్పుటకు – శక్తి లేదు నీవు ||ఓ||
పరమ పూజ్యులకు – ధర్మకులందరకు – తెల్పగవలెనండి ||ఓ||
నీను ఓ తెల్పద మరియు చరితము-వివరముగానేను. ||ఓ||
నైష్ఠిక బ్రహ్మ-చర్యమునవల్పెను. మరియు దేవులూ ||ఓ||
అనుష్ఠాన వేదాంతము– తెల్పెను. అనువుగ ధర్మములకు ||ఓ||
గీత ప్రబోధము–దేశమంతయు – బోధ చేయుగురువు ||ఓ||
గీతా యజ్ఞము నాల్గు దిశలలో-పాటచేయు గురువూ. ||ఓ||
కర్మయు ధర్మయు. జ్ఞానము యోగము శరణలో
బోధించు ||ఓ||
బాల్యయౌవన కౌమార ప్రశలలో బాలుడుగామెలగు ||ఓ||
విద్యా ప్రకాశ అనందిగిరి – శరణము గురుదేవా ||ఓ||
శుక బ్రహ్మ శిష్య, వాణి మరియు–శరణము గురుదేవా. ||ఓ||
ఓ గురుదేవా. (శ్రీ) గురుదేవా ఓమ్ గురుదేవా!
తల్లి! అయితే అక్కా యింతకు యిప్పుడు నీవు చెప్పిన
దేమిటి.

అక్క,, యిప్పుడు చెప్పినది మరియు చరిత్ర యింక చెప్ప
బోవునది మరియు జీవితచరిత్ర
తల్లి,, అట్లానా.
అక్క,, అపును. మరియు జీవితచరిత్ర సావధానముగా వినుము.
రగడ,, ధర్మవంతిధా యు. పోదరీ. మేల్ ధర్మవోయు పహోదరి.
శిల్ కల్యాణ ధరణిలో సై
ఆంధ్రదేశము – అందునా సై
ఘనమైనా – కృష్ణ ప్రక్కనా సై
గట్టుపైన – కనకదుర్గయూ సై
దుర్గ ప్రక్కన – విజయవాడయూ సై
పంచ్ఞండా మిద – పట్నమూ సై
పట్నములోనివా – ప్రజలూ సై ధర
బ్రాహ్మణులు – క్షత్రియులూ సై
వైశ్యులునూ – శూద్రులునూ సై
అదిగా గల – వర్ణముల్ సై
నాల్గు వర్ణముల్ – పదికయూ సై
న్యాయముగా – నడచుచుండెను. సై ధర
పూజ్యమైన – పుణ్యదంపతుల్ సై
రాజయోగి – రామన్నామియు సై
సాధ్వీమాత – సుశీలయూ సై
ఆ పతి పతులకు – సంతానమూ సై

పంచమ వ్రతులు - ఒదవే పై
మాధ్యవారు – మద్దూరు దేవుల. ధరా
ధరావంటి ధాయి సోదరి, మేల్ ధరావోయ్ పదాలో
దరి

చెల్లి,, అయితే అక్కా మద్దూరు దేవుల మొన్నటి వారం టివి.

అక్క,, మొన్నటివారా, అక్కావలోకనమున్నదైన ఆ సాధు మూర్తియును శ్రీమన్నారాయణు సార్వభౌమయును సుశీలాదేవిగారు అను పుణ్య దంపతులకు మూడవ వారుగా జన్మించారు.

చెల్లి,, అట్లానా అక్కా మన స్వామీజీ జననము ఎట్లుంటివి.

అక్క,, ఎట్లానా విను. స్వామీజీ జన్మస్థానము బందరు- బందరులో ఆనందనామ సంవత్సర చైత్ర బహుళ సోమవారమునకు సరియగు 1914 సం॥ ఏప్రియల్ 18 తేదీ సోమవారము ఉదయము 8. గం॥ లకు అనూరాధా నక్షత్రమున జననమైంది.

చెల్లి,, అట్లానా,,

అక్క,, అవునవును.

చెల్లి,, ఏదీ,, మద్దూరు జననము మరల ఒకసారి చెప్పు.,,

అక్క,, అయితే,, విను.

రగడ,, తంధాన - తంధాన - తంధన

పంచ వాయువుల్ – ప్రకాశించగా ॥తం॥
ఉపవాయువుల్ - ఉద్భవించగ ॥తం॥
ప్రణవ నాదముతో - ప్రయాణమయ్యెను ॥తం॥
దశ దిశలందున - దీప్తి చెందగా ॥తం॥
షోడశ కళలతో – శోభిల్లగా. ॥తం॥
వశ్యము ప్రణవనాదముతోను-ధరణిపైకొచ్చె॥తం॥

చెల్లి,, అయితే అక్కా పంచ వాయువుల నియుపవాయువు లనియూ దశదిశలనియు చెప్పావే అవి ఏమిటో కాస్త చెప్పు.

అక్క,, అయితే విను. పంచ ప్రాణములనగా సమాన. వ్యాన. ఉదాన. ప్రాణ. అపాన. అనియు ఉప వాయువు లనగా, నాగ. కూర్మ. కృకర. దేవదత్త. ధనంజయ. వాయువు లనియు. దశదిశలనగా అష్ట దిశలు. పృథివి. ఆకాశము అనియు యిక కళ లనగా యీ దృశ్య కళా రూపమునకు అతీతమైన కళ యనియు

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును.

రగడ,, తంధానా - తంధాన - తంధనా.

అతీత మైనది - ఆయన నామము ॥తం॥
ఆనంద మోహను - ఆయన నామము ॥తం॥

ఒకటి రెండు మూడు - నాల్గు వత్సరాల్ ।।రం।।
పద్యము పంచమ -వత్సరంములు ।।రం।।
చక్కగాను ఒక - సుదినము చూచి ।।రం।।
తల్లి దండ్రులు - తన బంధువులు ।।రం।।
ప్రార్థనతో - పాఠశాలకు ।।రం।।
పంపిరి బాలుని - పాఠశాలకు ।।రం।।
అక్షర క్షర - అభ్యాసమైతే ।।రం।।
ఊర్ధ్వ భావనము గ-నిరుపాధ్యాయులు ।।రం।।
ప్రణవాక్షరముతో - ప్రారంభము చేసి ।।రం।। ।।రం।।

చెల్లి,, అక్కా అయితే అప్పుడు మద్గురు స్వామిజీ ఎలా చదువు చున్నారు.

అక్క,, అంత తొందర రెందుకు యికుగో విను.

రగడ,, భగవంతి రాయి పాదరి - మేలు భగవాయి పహాడి

చిన్నపిల్లలూ - అందరూ ।।పై।।
చిలిపి చేష్టలూ - చేసినా ।।పై।।
వారితో యెప్పుడు - కూడకా ।।పై।।
వంటరిగానే - చదువుతూ ।।పై।।
ఒకటి రెండు మూడు - తరగతులే ।।పై।।
నాలుగు అయిదు - తరగతుల్ ।।పై।।
ఫస్టు మార్కుల - ప్యాసుతో ।।పై।।

ఫస్టు ఫారములో - చేరారా ।।పై।।
భగవంతిరాయి పాదరి. మేలు భగవాన్ యే పహాడి,,

చెల్లి,, అయితే అక్కా మద్గురు స్వామీజీ అంత బాగా చదువు తున్నారన మాట.

అక్క,, అవునవును,,

చెల్లి,, స్వామీజీయే కాదు నేను బాగానే చదివాను

అక్క,, అయితే ఏదీ నీ చదువు యొక్క చరిత్ర దయచేసి కాస్త వివరించు.

చెల్లి,, నేనా, మూడు మాసములకు ఒక్క అక్షరము నేర్చుకుని మూడు సంవత్సరములకు ఒక తరగతి ప్యాసు అయినాను.

అక్క,, అయితే యిప్పటికి ఎన్ని తరగతులు చదివినావు.

చెల్లి,, యిప్పటికా, శ్రమపడి, శ్రమపడి, మొదటి తరగతి ప్యాసు అయ్యాను.

అక్క,, అయితే మద్గురు స్వామీజీ. అలాకాక ప్రతితరగతి ఫస్టు మార్కులతో ప్యాసు అయ్యారు. స్వామీజీ యిలా చదువుచుండగా. తండ్రిగారైన పూజ్యశ్రీ రామస్వామిగారు గుంటూరుజిల్లా బాపట్లలో కాపురముగా పనిచేయుచుండగా మద్గురు స్వామీజీ చిన్నతనమునందే పరివర్తన మొలావుండేదో విను.

చెల్లి,, ఏదీ పాట వినిపించు.

రగడ,, జై సీతారామా — జై జై సీతా.

అన్ని జీవులకు — ఆధారభూతుడు జై
ఆది స్వరూపుడు — అఖండుడనియు జై
కరుణాంతరంగుడు — కాపాడునని జై
కాపాడునదే — అఖండమనియు జై
సిరిసంపదలు — స్థిరములు కావని జై
నిష్కామసేవయే — నిజకర్తవ్యము జై
సకల విద్యల — రెండింటిలోన జై
సకల పూజలే — ప్రథమ సాధనని జై
సోదర భావం — బోధన జేసియు జై
సద్భావముగల — సోదరులగూడి జై
సత్కీర్తనల — కీర్తులగరపుచు జై
సోదరులు తా — కొందరు గూడి జై
శిల్ప విగ్రహాల్ — చేతను బూనియు జై
కరముననొకులు — ఘనముగబట్టి జై
సీతారాముల — సేవజేయుచు జై
వింజామర తా — ప్రక్క వేయుచునా జై
ఊరి ప్రజలతో భజనసేయుటతో — ఊరేగింపుమునూ
జై సీతారామా జై జై సీతా.

చెల్లి,, అయితే అక్కా అట్లు ఊరేగింపు చేయువారి మన స్వామిగారేనా.

అక్క,, అవును. మన స్వామిగారే. చిన్ననాటినుండియే తోటి సోదరుల ప్రవర్తన, భావములను గ్రహించి మంచివారని తెలిసి తోడివచ్చిన వారితో స్నేహము చేసికొనువారట. అదియును గాక యీ చరాచర ప్రాణికోట్లకు ఆధారమైన ఒక అఖండ సామర్థ్యము గల ఆది దైవము కలదని గ్రహించి అట్టి దైవమును స్మరించి సేవించి పూజించి ఆయన సన్నిధి చేరుటయే మానవధర్మమనియు. మంచి భావముగల తోటి సోదరుల గూడి చాతి శిల్పము సీతారామ విగ్రహములను తీసుకొని. తాను ప్రక్కన వింజామర వీచుచూ యింకా కొందరు భక్తులతో ఊరిలో బజారులన్నియు యిలా నామము చేయుచు సీతారాములను ఊరేగించు చుండెడి వారట.,,

నామం,, హే కరుణాకర, హే పరమేశ్వర
హే జగదాలయ, పాలయమాం
హే నిరుపాధిక, నిరుపమనిర్మల
హే జగదీశ, విలోకయమాం హే!

అక్క,, యీ విధముగా మన స్వామిగారి భగవన్నామము చేస్తూవుండేవారట యిట్లు కొంతకాలము జరుగు చుండగా మద్దూరు స్వామిగారి, బి.ఎ. ప్యాసు అయినా రట వెంటనే తండ్రిగారైన పూజ్యశ్రీ రామస్వామి

రామ స్వామివారిని కాశీలో సంస్కృత విశ్వవిద్యా
లయములో ప్రవేశింప జేసిరట అప్పుడు కాశీలో వారి
శీలమును స్వామివారి ప్రవర్తన మెట్లువున్నదనగా.

రగడ,, రామ రామ శ్రీ రామా రామా – రామా రఘురామ

విశ్వేశ్వరుని పావనమైన – శివకాశీపురమునందియూ ।రామ।
సృష్టి, స్థితి, లయస్థానము – శివకాశీయునందియూ ।రామ।
అన్నివిద్యలకు సారభూతమగు–ఆత్మవిద్యయునందియు ।రామ।
భాషలలో అతిపవిత్ర భాష–సంస్కృత భాషనందియూ ।రామ।
మున్న భాషలు నేర్పునట్టి – వేదములూ వరకే ।రామ।
సారభూత వేదాంతము తెలిపెడిన – సంస్కృత
భాషనందియూ ।రామ।
విద్యాభ్యాసమ్మున సమ్మానద్గురు–నేర్పుచుండెవిద్యా ।రామ।
తరికిట, ఝుం, తరికిట.

చెల్లి,, అయితే అక్కా– అప్పుడు యేమి జరిగినది.

అక్క,, యిదుగో విను. యిట్లు సద్గురు దేవులు విరాగా
యుక్తమైన విద్య నేర్పు చుండెను. ఆ సమయమున
సాధుమూర్తులన్నా, సత్యవాదులన్నా, శాంతి యుతు
లన్నా, సద్గురుదేవులకు యెంతో ప్రీతి యిది యిట్లు
వుండగా।

రగడ,, తంధానా – తంధానా – తంధానా.

ఆంధ్రదేశమున – ఆంధ్రులందరు ॥తం॥
జాతిపత్యము – అరగించుండెను ॥తం॥

జాతిపత్యమును – గాఢముగాయై ॥తం
ఆంధ్రులలోనూ – అగ్రనాయకులు ॥తం
స్వరాజ్యసాధన – పోరాటమున ॥తం
సత్యశాంతములు – సాధనలందియు ॥తం
మహాత్ముడైన – గాంధీతాతయు ॥తం
వల్లభాయ్‌సర్దార్ – పటేల్ ॥తం
టంగుటూరి ప్రకాశం – పంతులు ॥తం
మొదలగునట్టి – అగ్రనాయకులు ॥తం
సత్యాగ్రహములు – సాగిచేయుచుండె ॥తం
తంధానా। తంధానా। తంధానా।

చెల్లి,, అయితే అక్కా– అప్పుడు ఏమి జరిగినది.

అక్క,, యిదుగో చెప్పుచున్నాను విను. యిట్లు ఆంధ్రదేశ
స్వరాజ్యముకొరకై సత్యాగ్రహముచేయు. ఆధ్యా
త్మిక సమన్వయ రాజకీయ వేత్తలగు సత్య ధర్మ
శాంతములకు అధినేతలగు మహాత్మాగాంధీ తాత మొదలగు
మహాత్ములలో ఆధ్యాత్మిక రాజకీయ చర్యలు
చర్చించుచు, భావి ఆధ్యాత్మిక జీవితమునకు నాంది
యున్నట్లు మెలగుచుండిరి. యిది యిట్లుండగా నాడు
గురుదేవులగు శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మర్షి సద్గురు నిత్య
యోగీ స్వాములవారు దేశాటన చేయుచు ఒక పవిత్ర
మైన ఏకాదశి రోజున వెలనాడు రామస్వామిగారి
స్వగృహము చేరి

చెల్లి,, అయితే అక్కా యీ స్వాములవారిది ఏ గ్రామము, ఏ ఆశ్రమము; ఏ సాంప్రదాయము, తరువాత ఏమి జరిగినది.

అక్క,, అంత తొందరెందుకు, యిదుగో విను.

రగడ,, శ్రీరామ జయరామ రాఘవా.

ఆయన దేశము - ఆంధ్రదేశము ||శ్రీ||
చిత్తూరు జిల్లాలో - కలదు ఏర్పేడు ||శ్రీ||
ఆ గ్రామమున - ఆశ్రమమొకటి ||శ్రీ||
మొన్నైనది - వ్యాసాశ్రమము ||శ్రీ||
సాంప్రదాయము - గిరి సాంప్రదాయం ||శ్రీ||
వంశఋషిశ్రేష్ఠ - మహర్షులారా ||శ్రీ||
దక్షిణామూర్తికి - చేతు వందనము ||శ్రీ||
జ్ఞానసిద్ధముని - పద్మభువంశకే ||శ్రీ||
వసిష్ఠ శక్త్రిం - వర్ధే మహాముని ||శ్రీ||
పరాశరముని - ప్రణతు లిదిగో ||శ్రీ||
కృష్ణద్వైపాయన - వ్యాసమహాముని ||శ్రీ||
వ్యాసపుత్ర శ్రీ - శుక మహీంద్ర ||శ్రీ||
మాణ్డూక్యకారి - గౌడపాదాచార్య ||శ్రీ||
గోవిందభగవత్ - శంకరాచార్య ||శ్రీ||
నారాయణ - యతీంద్రాయ ||శ్రీ||
అస్మదీయా - అసంగానంద ||శ్రీ||

చెల్లి,, అయితే అక్కా వీరందరూ గురువులేనా !

అక్క,, అంత తొందరెందుకు విను. యీ మహానీయులు వంశపరంపరులు.

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును. వారిలో కడవారు యీ మలయాళ స్వాములవారు.

చెల్లి,, అట్లనా.

అక్క,, అవును.

చెల్లి,, వల్లె గాథ చాలా వున్నదే యీ స్వాములవారు సామాన్యులు కారన్నమాట.

అక్క,, ఆ. మరేమనుకున్నావు.

చెల్లి,, వారే దరిమిలా ఏమి జరిగినది !

అక్క,, యిదిగో విను. శ్రీ శ్రీ శ్రీ సద్గురు మలయాళ స్వాములవారు శిష్యజన సమేతముగా పూజ్యులైన మన రామస్వామిగారి గృహమునకు వచ్చిరి. రామస్వామిగారు గురుసేవ యెలా చేయుచున్నారో విను.

రగడ,, తంధానా-తంధాన-తంధన.

గురురాకకు తా - ఎదురుగ వచ్చి ||తం||
పాగిలి చేసెను - సాష్టాంగదణ్ణము ||తం||
గురుపాదుకలను - శిరమున నిడుకొని ||తం||
చకుర్ శుశ్రూషల్ - చక్కగ చేసి ||తం||
సాటి మిత్రులకు - పాగిలి మొక్క ||తం||
శ్రీ మలయాళ - స్వాములవారికి ||తం||

పాటలు తాళం - పోదములాలో ॥గం
పక్షులు గుంపులతో - ఫలహారములతో ॥గం
విజయముగాను - విందు చేసినారా ॥తం

చెల్లి., అయితే- దశమిలా ఏమి జరిగినది!

అగ్ర., ఆ సాయం తమ శ్రీవారి ప్రసంగములు ఏర్పాటు చేసిరి. ఆ సమయమున శ్రీ మలయాళస్వాముల వారు ఆ గృహమును, వారి కుటుంబ ధార్మిక, ఆదర్శ, ఆధ్యాత్మిక జీవితమున కద్భుతపొందిరి ఉల్లసిరి. అది యేమన,

శ్లో., నివృత్తిరాగిస్య గృహం తపోవనం

అను సూక్తి రీతిగా యిది తపోవనముగా ఉన్నదని మెచ్చిరి. ఆ సమయమున శ్రీ రామస్వామిగారికి తమ పుత్రులలో ఒకరిని ఆధ్యాత్మిక క్షేత్రమున, నివృత్తిపరునిగా తీర్చవలెనను సత్సంకల్పము మొదలెను. అంతట వారు లోక ముఖ్య మహాత్ములలో శ్రీ మలయాళస్వాములవారు అగ్రగణ్యులుగా నుండుటచే వారికే తమ పుత్రులలో నొకరిని నివృత్తి ధర్మాచరణమునకై సమర్పించ నిశ్చయించి అందుకు తగినవారు తమ పుత్రులైన అయిదుగురిలో ఎవరా యని పరికించగా తన సంతానమునకెల్ల, పాండవమధ్యముని వలె కోళ్ళు తమ మూడవ పుత్రరత్నమగు యీ ఆనంద మోహనుడే తగుదురని తలంచి వారికి తమ కోర్కెను

తెలియజేసిరి. అప్పుడు మన చరిత్ర నాయకుడైన ఆనంద మోహన్ గారు మోదముతో తమ అంగీకారము తెల్పిరి. తత్ క్షణమే ఆ బహిరంగ సమావేశమున శ్రీ రామస్వామి గారు తమ తృతీయపుత్రుడగు శ్రీ ఆనందమోహన్‌ని రాబో వు కాలమున లోకమును ఆనందముతో మోహింపజేయుటకై శ్రీ మహర్షి మలయాళస్వాములవారికి నివృత్తి ధర్మ శిక్షణ నిమిత్తమై సంపూర్ణముగా సమర్పించిరి

రగడ., తం-ధానా-తంధాన-తందన

శ్రీ మలయాళ - స్వాములవారు ॥తం
పశ్చిమ్యుండు - దీక్ష గదా యని ॥గం
హృదయానందము - మీరగ తను ॥తం
ఆనందముతో - అశ్రుధారలు ॥తం
జలజల రాల్చెను - కావ్యలాపములు ॥తం
ఆనందముతో - ఆసంగనందులు ॥తం
బాలగాను ఆ స్వాములవారు సంతోషించిరిగా
తంధానా, తంధాన తంధన.

చెల్లి., అయితే అప్పుడు ఆ స్వాములవారు ఏమంటున్నారు.

అగ్ర., యిక్కడ చెప్పుతా విను. స్వాములవారు తమ హృదయానందమును ఆనందబాష్పముల ద్వారా తెలియజేసిరి. అట్టి సమయమునకే పట్టి తెల్లని స్వాములవారిని యెట్లు గౌరవించుచున్నారో విను.

రిగశ.. భళాపంటిభాయి సోదరీ— మేలుభళానోయి సహోదరి

సద్గురు మలయాళ — స్వాములు సై
సమిష్టి భాగ్య - సంపన్నులూ సై
ఆంధ్రుల మధ్య - రింపచేరింపె సై
గురువు గాక - సద్గురువులూ సై
కొరుకుట చాలా - దుర్లభం భళాపంటి

చెల్లి.. పల్లే నీవు చెప్పినదంతా నిజమే కాని సమిష్టి భాగ్య మనియు, గురువుగాక సద్గురువు అన్నావే అది కాస్త చెప్పు.

అక్క.. యిదుగో విను సమిష్టి భాగ్యమనగా సంచిత ప్రారబ్ధములో మునిగలాడుచున్న జీవులకు తమకు సాధ్యమైనంతవరకు సుఖీకం భాగ్యగాములుగా చేయు భావము గలవారనియు యిక గురువులు సద్గురువులు అనగా సామాన్య గురువులు అనగా తమ ధర్మమును వారి చేర్పుమని అన్నై ప్రేయస్సు కొరకు ప్రయత్నించెదరనియు, యిక సద్గురువు అనగా శిష్యులను పదన్యాస్తువగు ఆత్మోద్ధరణ చేయువరకు శిష్యులను అనుష్ఠానములతో దిగ్దర్శన మొనర్చువాడే సద్గురువు.

చెల్లి.. అమ్మయ్య చాలో అట్లానా. నేను కాషాయవస్త్రములు కట్టిన వారందరూ గురువులే అనుకొంటున్నాను.

అక్క.. కాదు కాదు యిదుగో యీ మలయాళస్వాముల వారే సద్గురువులు.

చెల్లి.. ఆ. అట్లానా...

అక్క.. అవును మరేమనుకొంటున్నావు. యీ మలయాళ స్వాములవారే సద్గురుదేవులగు ఆనందమోహనులు 1918 సంవత్సర శుభముహూర్తమున సంబాతంత్రి మంత్రోపదేశము నొసంగిదిరి కాని, సద్గురుదేవులు యింతకు పూర్వమే సంస్కృత విజ్ఞాన సంస్కారములతో గాయత్రి జపమంత్రము, కొన్ని ఉపనిషత్తులు అధ్యయనము చేసియుండుటచే యిప్పుడు గురూపదేశముచే పరిపూర్ణ సిద్ధాంతరుగలవారై బ్రహ్మ తేజముతో వెల్గొందుచుండిరి.

చెల్లి.. అట్లానా.

అక్క.. అవును. తిరుపతి సద్గురుదేవులు ఆహారనియామ కములు విను.

తందాన తిందాన తానే తందానా
గౌరవనీయులు - సద్గురుదేవులు భళా
పంచేంద్రియదాండల — మైత్రిపవర్తి రావ భళా
సాధుమూర్తి మా - సద్గురుదేవులు భళా
ఆధ్యాత్మసాధన - అభివృద్ధి కొరకై భళా
ఆచరించెపట - ఆహారనియమము భళా
ఆ నియమములు విన్న - ఆశ్చర్య మొందరు భళా

ఆహారమును జూపి - అత్యాహారము ॥రా
పరిగ్రహబుద్ధి – వదలవలెనటో ॥రా
ఈ ధ్యానములు – చేయుమనుచు ॥రా
మహిమాన్వితులై – సద్గురుదేవులు ॥రా
అధ్యాత్మసాధన – ఆచరించుమనుచు ॥రా
ఆంధ్ర విశ్వ – విద్యాలయమున ॥రా
బి ఏ కాను – పట్టభద్రులైరి ॥రా
తంధానా తంధాన తాన తంధానా.

చెల్లి,, అయితే అక్కా ఏమేమి నీవు యిప్పుడు చెప్పిన గారి మరొక విధముగా మన్నిస్తున్నదే యింకొక సారి చెప్పు.

అక్క,, అయితే విను. సద్గురుదేవులైన ఆనందమోహన్లు శ్రీ శ్రీ శ్రీ సద్గురు మలయాళస్వాములవారి వద్ద గురూపదిష్ట దీక్షనొందియు ఆంధ్ర విశ్వవిద్యాలయములో కాను బి ఏ పట్టభద్రులైరి. కాని యీ ఆహారనియమమున్నది సద్గురుదేవులు 1930 సం॥ నుండియే సంస్కృత విజ్ఞానముచే యింకా కొన్ని ఉపనిషత్తుల అధ్యయనముచే ఆధ్యాత్మికసాధనకు యీ ఆహారనియమము అనునది అనువగు పునాదికి వాడ వంటిది అని భావించి, అప్పటినుండియు యీ నియమాలను చేయుచు మలరహితులైరి. మల రహితముగా (1) మలమనియు (2) విక్షేపమనియు

(3) ఆవరణమనియు యీ మూడు ఆవరణదోషము లచే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికజ్ఞానమును పొందలేక చేయలేకపోవుటకు కారణము అనియు, పెద్దలు శాస్త్రములు బోధించుచున్నారు. అయితే ఆత్మ జిజ్ఞాసులైనవారు యీ మూడు ఆవరణలు యెట్లు దాటగలరంటె దానికి మన గురుదేవుల సాధనలే మనకు సాక్షి. అవి యెట్లంటేనని (1) మలమూ గురూపదిష్ట ఆహారనియమాలచే రహితమనియు (2) విక్షేపము ధ్యానాది నియమసాధనలచే రహితమనియు (3) ఆవరణము యిది ఆధ్యాత్మికజ్ఞాన విచారణ లచే రహితమనియు, సద్గురుదేవులగు శాస్త్రప్రబోధము లలో తెలుపుచున్నది.

చెల్లి,, అట్లానా.

అక్క,, ఆ. మరేమనుకున్నావు.

రగడ,, రామ రామ – శ్రీరామా రాఘవ
సద్గురుదేవులు – మనమున భ్రాంతి ॥రా
సద్గ్రంథములయందు – సాధనల యందు ॥రా
హితమైనదియని – హిందీభాషా ॥రా
ఆయన గురువుల – అనుమతి గొనియు ॥రా
ఓపికతో ఒక – వత్సరంబును ॥రా
హిందీభాషా – హితవుగ నేర్చెను ॥రా
(4)

ప్రజ్ఞావంతుడు – గిరి శృంగేరపంత్ రా
విద్యార్థి బాలా – గాలి తోడుగా రా
సాధుమూర్తి – స్నేహితుడాయెను రా
సాధకులూ మరి – సాగుచుండెను రా
స్నేహితు లిద్దరు – కొన్ని రోజున రా
భువమైనా ఆ – గంగానదిపై రా
పయనమైరీ – పడవ పయినా రా
ఆగెను పడవా – అవలి వొడ్డునా రా
తకిటఝుం – తకిట,,

చెల్లి,, అయితే అప్పుడు ఏమి జరిగినది!

అక్క,, ఏమి జరిగినదా, చెప్పుతా విను. సద్గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ మలయాళస్వాములవారి అనుమతితో కాశీలో హిందీ నేర్చుచుండెను. ఆ సమయమున ప్రజ్ఞావంతుడగు ఒక ఆత్మజ్ఞానసంపన్నుడు గిరి శృంగేరపంత్ అను వారు స్నేహితుడాయెను. వీరిరువురు ఒకరొకరు చేదోడు వాదోడుగా నుండగా ఒకరోజున వీరిరువురు గంగానదిపై ప్రయాణము చేసిరి.

చెల్లి,, ముందుకు!

అక్క,, అవలివొడ్డున ఒక గ్రామములో అవధూతవృత్తిలో ఒక మహాత్ముడుండెను. ఆయనను దర్శించుటకు

చెల్లి,, అట్లానా.

అక్క,, అవును.

చెల్లి,, అయితే మన గురుదేవులకు విద్యపూర్తి అయినదా!

అక్క,, ఆ యిప్పటికి పూర్తి అయినట్లే కాని యిటనుండి

అం తోబాదు చెల్లెలు యింటికి ప్రయాణమైరి.

రకత,, తంధానా తంధాన తంధన

విద్యయందు – ఉత్తీర్ణులయ్యెను తం
కాశినుండి – శ్రీ గురుదేవులు తం
సద్గురు సోదరి – ఆమె ధ త్రయము తం
ప్రాంపీ శీలాది – ఉత్తరయాత్రను తం
భారతయాత్రలు – సలిపించియూ తం
సద్గురుదేవులు – సంతోషముతో ఇంటికేగుచుండ
తంధానా తంధాన దేవనందనా తం
హరిద్వారము – వారు చేరిరి తం
ఘనముగ చెప్పెను – గంగాస్నానముకై తం
తత్త్వరూపము – మానసమున దలచి తం
గంగలో స్నానము – ఘనముగ చేసియు తం
నదిలోయున్న – కోటులోని! తం
చెప్పెను సద్గురు – చెప్ప కూర్చుని తం
ఆ నది యందే – ఆనందముతో తం
పలువిధములుగా – సలిపించుచుండగ తం
ఆ సమయమున – ఆ సమీపమున తం

గడ్డికుప్పయు - కొట్టుకొచ్చెను ॥రం॥

తీసి వెంటనే - దానిని తీసెను ॥రం॥

పసుపు కుంకుమతో - పూజించియుండె ॥రం॥

నాటి శాస్త్రము - నాగరలిపి ॥రం॥

భావిభగితమే - భగవద్గీతని ॥రం॥

పరిపారాయణలు - పఠించియు ॥రం॥

ప్రతిదినముతో - సద్గురుదేవులు ఇంటి కెళ్ళుచుండె

తందానా-తందానా- దేవనందనానా.

తల్లి.. అయితే ఇప్పుడు చెప్పినది ఏమిటి!

అక్క.. ఏమిటా, సద్గురుదేవులు విద్యయందు శ్రీ ఖ్యాతి, తమ సోదరి, తమ భర్త యీ ముగ్గురు కలసి ప్రాంతీయ తీర్థయాత్రలు, భారతయాత్రలు చూచుటకు గదకు హరిద్వారము చేరగా ఆ హరిద్వారములో గంగాస్నానమునకు వెళ్ళి సద్గురుదేవులు స్నానము చేసి నదిలో యున్న రాతి లోనికి వెళ్ళి కూర్చుని ఆ నదిని తిలకించుచుండగా ఆ సమయమున ఒక గడ్డికుప్ప కొట్టుకొచ్చెను. సద్గురుదేవులు ఆ గడ్డికుప్పను తీసి చూడగా నాగరలిపిలో ఉన్న భగవద్గీత అను గ్రంథము దొరికెను.

తల్లి.. అయితే నాగరలిపి యంటే ఏమిటి!

అక్క.. నాగరలిపి అంటే సంస్కృతభాష యందుది.

తల్లి.. అట్లానా.

అక్క.. అవును. సద్గురుదేవులు సాంప్రదాయానుసారము మేర తెచ్చి ఆ భగవద్గీతను చేతిలోనికి తీసుకొని అది నా భావితరాలకు ఆదర్శమైన గీతయని భావించి పరిపరయాత్రలు సేవించుచు తిరిగి యింటికి చేరిరి.

తల్లి.. అమ్మలాలోయి సద్గురుదేవులు సామాన్యులు గారు అపరశివస్వరూపులు అనుకుంటాను

అక్క.. ఆ, నీకేమనుకున్నావు.

తల్లి.. తరువాత ఏమి జరిగినది!

అక్క.. ఇదుగో విను.

రగడ.. శ్రీరామా - జయ రామ రాఘవా

ఆ తల్లిదండ్రులు - అనుమతి గొనియు శ్రీ

ఏకాదశి - పవిత్రదినమున శ్రీ

ఆనందముతో - ఆనందమాహాత్మ్య శ్రీ

పరిపూర్ణముగా - పరమార్థముకై శ్రీ

వ్యాసాశ్రమమున - ప్రవేశమయిరి శ్రీ

శ్రీ మాలయోగి - స్వాములవారికి శ్రీ

సాగిలి చేసెను - సాష్టాంగదణ్డము శ్రీ

తల్లి.. అయితే ఇప్పుడు ఏమి జరిగినది!

అక్క.. ఏమి జరిగినదా విను 1936 సంవత్సరం నెల 17 తేదీ ఏకాదశీపవిత్రదినమున సద్గురుదేవులు శ్రీవ్యాసాశ్రమము ప్రవేశించిరి అప్పుడు శ్రీ మాలయోగి స్వాములవారు తమ శిష్యరత్నముగా సద్గురుదేవు

ఈ మల - విక్షేప - ఆవరణ మూడు దోషములలో మిగిలిన ఆవరణ దోషనివృత్తికై మహావాక్య ఉపదేశము చేయ నిశ్చయించి ఆ మరుసటి రోజు అనగా ది. 18-6-36 తేది ద్వాదశినాడు ప్రాతఃకాలమున బ్రహ్మానందాశ్రమమునందు శ్రీ సద్గురు మలయాళ స్వాములవారు యీ శిష్యరత్నమును స్వయముగా పిలచి ప్రజ్ఞానం బ్రహ్మయిత్యాది మహావాక్యములు ఉపదేశించిరి. ఆ జ్ఞానోపదేశముచే, ఆవరణ దోషమున్ను పటాపంచలైనది.

రగడ,, భళానంటి భాయి సోదరి, మేలు భళానోయి సహోదరి,

శ్రీ వ్యాసాశ్రమమున - చివరనా సై
చిట్టడవిలో - చివరనా సై
ఏకాంతంబని - మెచ్చియూ సై
ధ్యానగుహా - దాని పేరియూ సై
[illegible] - ఒక పూటయూ సై
వడపప్పు - పచ్చికొబ్బరియూ సై
మహావాక్యమును - మననముగా సై
ధ్యానధారణలు చేయుచు సై
ప్రార్థనా - పారాయణలూ సై

సమిష్టిగా గీతా - వల్లిస్తూ సై
వేదమందు - వేదభావనలే సై
భక్తులకు - బోధ చేయుచూ సై
భళానంటి భాయి సోదరి.

తల్లి,, అయితే సద్గురుదేవులు ఆశ్రమమునందు ఏమి చేయుచున్నారన్నావు!

అక్క,, యిదుగో విను. శ్రీ వ్యాసాశ్రమమున చివర భాగమున ఏకాంతం అనిపించి గుహ నిర్మించుకొని దాని పేరు ధ్యానగుహ యనిరి. యిది యిట్లుండగా సద్గురుదేవులు రోజు రెండుసార్లు మాత్రమే పచ్చి కొబ్బరి వడపప్పులను ఆహారముగా తీసుకొనుచూ కాలము గడుపుచూ అదియు మితముగానే తీసుకొనుచూ మరల మహావాక్య విచారణ మననము చేయుచు ధ్యానధారణలు యోగాభ్యాసము వల్లిస్తూ నిత్యము ప్రాతఃకాలమున సమిష్టిగా గీతా పారాయణ ప్రార్థనలు అయ్యేటయున్న భక్తులకు తామే ముందుగా బోధించుచూ సాయంకాలమున యోగవాసిష్ఠము రామాయణము చదివి బోధించుచుండెడివారట.

తల్లి,, ఆహా యెంత వైభవముగా యున్నది.

అక్క,, ఆ మాటేమనుకొన్నావు. యిది యిట్లుండగా వారి ధ్యానగుహయందు

శ్లో॥ ఆయుషః ఖణ ఏకోపి - సర్వరత్నైర్న లభ్యతే
నీయతే తద్వృథా యేన - ప్రమాదః సుమహానహో
అని పెద్దలనేకములో వ్రాసినారట.

తల్లి॥ అయితే దీని అర్థము

అక్క॥ కాలము యొక్క విలువను ఆయువు యొక్క పరిమితిని తెలుసుకొని కాలమును వ్యర్థము చేయరాదని

చెల్లి॥ అట్లానా.

అక్క॥ అవును

రగడ॥ తందానా - తందాన తందన

ఒకరోజున - ఒక్క పంటపొలన ॥తం
మద్దురు చెప్పులు - రామా వద్దనే ॥తం
పందిరి క్రింద - అరుగుపైనా ॥తం
స్వాములవారు - శయనించారు ॥తం
స్వామికి - ప్రక్క నుండును ॥తం
పందిరిపైన - తిరుగుచు నేరుగ ॥తం
స్వామి గ్రహించెను - సర్పమున్నట్లు ॥తం
మద్దురు వెంటనే - మేలుకొనగా ॥తం
సర్పము అరచెను - స్వామి ప్రక్కనై ॥తం
వెంటనే స్వామి - గ్యాటరి వేయగ ॥తం
చరచర కదలి - పారిపోయె పాము ॥తం
తందానా - అహోయ్యా - తందాన - దేవనందనానా

చెల్లి॥ అమ్మబాబో పాము స్వామీజీ ప్రక్కనైన పడినది ఆశ్చర్యం గదా!

అక్క॥ అవును. పాము స్వామీజీ ప్రక్కనై పడి కదలిపోవుటచూచి, స్వామీజీ ఏమంటున్నారో విన్నావా. ఇది యెంతయూ దైవలీల గీత ౯-అ-౨౨ శ్లోకమున చివర పదమున అన్న భగవత్ ప్రతిజ్ఞ కిదియే నిదర్శనము.

శ్లో॥ యోగక్షేమం వహామ్యహం

నాకై దైవముపై భారము వేసిన మన భారము నా దేవదేవుడే వహించును. అదియును గాక గీత ౯-అ-౩౧-శ్లో.

శ్లో॥ నమే భక్తః ప్రణశ్యతి

అని భగవానుని అభయవాణి గదా. మన స్వామీజీ యెంత దయార్ద్రహృదయులో యెంత ఉదారస్వభావులో చూడు. ఈ పామునే కాక ప్రతి విషజంతువును చంపకుండా వాటినిపట్టి దూరముగా వదలి పెట్టేడివారట. ఇదియునూగాక మలయాళ స్వాములవారిని పెద్దస్వాములు అనియు, మద్దురు చెప్పులను చిన్నస్వామి యనియు, ఆనందస్వామి యనియు పిలుచుచుండిరి

(3)

శ్లో॥ అయితే మన స్వామిజీ సామాన్యులా

మాట.

శిష్యు॥ ఆ మాటేమనుకున్నావు

భగవద్॥ భగవంతి కాయి సోదరి, మేల్ భగవానోయి
పవహోదరి

శ్రీ వ్యాసాశ్రమమున - స్వామియూ సై
శ్రీ వసాధనల - చేరనూ సై
ఆగని దస్వులక్కు - ఆదలకా సై
స్వల్పాహారము చేరనూ సై
పక్షిలా ప్రో - దృలమునా సై
నా జాను మద్దుణ - పాలనూతో - 18 - అ - 6శి సై

వాక్కు నమ్ము మంతమంగ కృతార్థులూగి
భగవానతి కానూతోదరి - మేల్ భగవాతో అనుపహోదరి

శిష్యు॥ అయితే స్వామిజీ సాధనలు 1943 నుండి మారోక
రకమంగా చెప్పారున్నావే!

ఆగ్ర॥ అప్పుడు గురుశిశుపమైన ఆశీర్వా నియమాదులచే
స్వామీజీ శరీరము బాగా కృశించినది. సాధనలు
మారుగా బరువుగానుండెను. అప్పుడు
శ్రీ మలయాళ స్వాములవారు గురువుగారిడ్డలు పలకో
లక్షే కోడు బిల్ల పాలను పాడినారట. ఇప్పుడా మరూ

శ్లో॥ యోగస్య ప్రథమం ద్వారం
నిరాశా నిత్యవస్తు వారిగ్రహః

శ్లో॥ నాహాన్నస్య తు యోగోస్తి నచైకాన్త మనశ్నతః
అను మూ గీతా యోగాభ్యాసమునకు వలయు
సాధనలు స్వల్పముగా అపహారము ఏకాంతము
మానవముచే అతేంద్రియులై గీత 18 - అ - 6 - శ్లో.

శ్లో॥ వివిక్త సేవీ లఘ్వాశీ యతవాక్కాయ మానసః
ధ్యానయోగపరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః
అను గీతా వాక్యరీతి శ్రీ వ్యాసాశ్రమ గురుసన్నిధి
12 సంవత్సరంబులు శమ, దమ, వివి
ధ్యానములతో, ధ్యాననిష్ఠయుండు చుండి, లఘాహార
వ్యాప్తి యండగా స్వామీజీ, గురుదేవులు తమ ఉత్తమ
ఆధ్యాత్మిక్యమ తమ పవి తపా పద్ధులతో సన్యాస
మివ్వ నిశ్చయించిరి. ఆ అమృతవాక్కు వినగానే
మన స్వామీజీ ఆనందముతో ఉప్పొంగి సన్యాస
మిచ్చు ఆ శుభ దినమెప్పుడు వచ్చునాయని మూసు
చుండిరి. శ్రీ వ్యాసాశ్రమ సన్న్యాసవిధి మొట్లం
టిన్నోనిన్నాళ్ళి - ఆత్మ - అన్యం

చెల్లి,, ఏది కాస్త తెల్పు

అక్క,, కఠోపనిషత్తు-పతంజలి యోగశాస్త్రము భగవద్గీత యీ మూడింటిని కంఠస్థము చేసినవారికే సన్యాసము అని శ్రీ వ్యాసాశ్రమవిధి. కాని, మన స్వామీజీకట్టి ఆ విషయం చర్చకే రాలేదు. ఎందు కనగా వీరికి అవి చిన్ననాటనే కంఠస్థమయినవి.

చెల్లి,, అట్లనా. అమ్మలాలో- సన్యాసమంటే కాషాయ వస్త్రములు కట్టుట అనుకొంటున్నాను.

అక్క,, కాదు కాదు. యిక స్వామీజీ సన్యాస (తురీయాశ్రమ) స్వీకారమును గురించి విను ది. 29-6-1947 నుండి ది 3-7-1947 వరకు (అనగా సర్వజిన్నామ సంవత్సర ఆషాఢశుద్ధ ఏకాదశి ఆది వారమునుండి పౌర్ణమి గురువారము వరకు) పంచాహ్నిక విధానమున మద్గురుదేవులు సన్యాస స్వీకారము జరిగెను.

చెల్లి,, అయితే స్వామీజీ సన్యాస స్వీకారముయొక్క వైభవము మరియొకసారి వినిపించు.

రగడ,, తంధానా_తంధాన-తంధన

దేశమందు - పలుమూలలనుండి ।తం

భక్తులు జ్ఞానులు - బయలుదేరెను ।తం

వచ్చెను - భక్తులు - శ్రోతలు వచ్చెను ।తం

పండిత సభలో - భక్తులు జ్ఞానులు ।తం

యెంతో వైభవం - ఘనవేడుకతో ।తం

ఘనముగ యుండెను - కన్నుల పండుగ ।తం

సన్యాస స్వీకరణ - మహోగ్రవంబు తం॥

కనివిని యెరుగని పండితసభలో - ఘనముగ జరిగెను

తంధానా-తంధాన-దేవనందనాన

చెల్లి,, ఏదేది మళ్ళీ వినిపించు.

అక్క,, యిదుగో విను దేశము నాలుగు మూలలనుండి భక్తులు, జ్ఞానులు, యింకా కొందరు పండితులు వచ్చిరి. వేదమన్త్రముగా హోమములు, వేదసభలు ఎంతో వైభవముగా ప్రజలు కనివిని యెరుగని విధముగా జరిగినవి.

చెల్లి,, తరువాత ఏమి జరిగినది !

రగడ,, తంధానా - తంధాన - తంధన

శిష్యుడు గురుస్వామి - శివసావహించి

శ్రీ కాళహస్తి - దక్షిణకాశి

సర్వత్యాగియై - సన్యాసులలో ।తం

బ్రహ్మముహూర్తాన - బయలుదేరెను ।తం

స్నానము చేసెను - సువర్ణముఖిలో ।తం

జ్ఞానస్వరూపుడు - జ్ఞానప్రసూనాంబను ।తం

౧౧. [illegible] - [illegible] ౧౮౦

౧౧. [illegible] ౧౮౦

౧౧. [illegible]

శ్లో॥ [illegible] స్వాముల [illegible]

[illegible]

అ॥ [illegible] రెండవ [illegible]

[illegible] 9 గం ౪౦ ని॥ [illegible]

[illegible] (అనగా [illegible]

[illegible]) శ్రీ [illegible] స్వాముల [illegible] యతులు,

[illegible]

[illegible] మాతృదేవి

[illegible]

గారికి సాష్టాంగవందనము ఆచరించి మాతృదేవిని

మరల స్వాములవారు యెట్లా అనుగ్రహించారో విను.

శ్లో॥ [illegible]

[illegible]

సన్న్యాస [illegible]

అని సన్న్యాస [illegible] శ్రీ

తా॥ [illegible]

అ॥ మాతృదేవి [illegible]

శ్లో॥ [illegible]

౧౧. [illegible]

శ్లో॥ [illegible]

[illegible]

[illegible]

అనుమతి [illegible]

[illegible]

[illegible] మున్నాము.

అని అనుమతి [illegible] రెండవ

రోజున. [illegible] శ్రీ మల

యాళ స్వాములవారు గణపతి విష్ణు [illegible] దేవతా

పూజ [illegible] జరిపిం

చిరి. [illegible] చేయ

బడెను. యీ [illegible]

[illegible] సంబంధ [illegible]

[illegible]

కనుక [illegible] అవసరము లేదు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బ్రహ్మముహూ - ర్తంబునా సై
విరజాహోమము - జేసిరి సై
సద్గురు - యతిపుంగవుల్ సై
శ్రుతులు - మంత్రోచ్ఛారణతో సై
మంగళ - వాయిద్యంబులూ సై
మారుమ్రోగా - చుండెనూ సై
ఆశ్రమమందిరి - కొలనుకూ సై
సద్గురుదేవులకు - సాగిమ్రొక్కి సై
సన్యాస సంకల్పమూ సై
సావిత్రి - ప్రవేశమూ సై
నాభిప్రమాణ - జలమునా సై
సద్గురు నిలచెను ప్రాఙ్ముఖుండై సై
భళా వంటి కోయి సోదరీ - మేల్ భళానోయి సహోదరి

చెల్లి,, ఏది మళ్ళీ చెప్పు

అక్క,, ఆ నాలుగవ రోజంతయూ మౌన ఉపవాసముండి వేదసమ్మతముగా మంత్రపురశ్చరణము చేసిరి. ఐదవరోజున బ్రహ్మ ముహూర్తమున శాస్త్రోక్తముగా విరజాహోమము చేయించి గురువు, యతులు, శ్రుతుల మంత్రోచ్చారణతో మంగళ వాయిద్యములతో వెంటరాగా ఆశ్రమములో పుష్క

తామరకొలనుకు చేరి గురుదేవులకు సాగిమ్రొక్కి సద్గురుదేవులు సన్యాస సంకల్పము మొదలగు ధర్మములతో నాభిప్రమాణమున జలములో నిలచెను.

చెల్లి,, అట్లనా.

అక్క,, అవును.

చెల్లి,, అనంతరము

అక్క,, యిదుగో విను.

రగడ,, తంధానా - తందాన - తంధన

గురుముఖమునుండి - గాయత్రి మంత్రము తం
గాయత్రిని - వ్యాహృతులందు తం
వ్యాహృతులనూ - ప్రణవమునందు తం
ప్రవేశ మొనర్చి - పిమ్మట గురువులూ తం
ప్రణవరూపునిగ - పరమాత్మధ్యానము తం
నుపాసించెనూ - పరమాత్మ తానుగ తం
ఊర్ధ్వబాహువై - యుండియు తాను తం
యీషణత్రయము - విముక్తిన తం
అయితిననియు - చేతితో తాను-జలమును తం
విడచెనూ తంధానా-తంధాన-దేవనందనాన
కౌపీన - కాషాయవస్త్రము తం
కమండలంబు - యోగదండము తం

స్వహస్తములతో వాని నివ్వగా ॥తం
గ్రహించితియు - తరియించెనుగా ।తం।
ఆ శిష్యు ఆ పథ - వేదిక యొద్ద ।తం।
శ్రీ మలయాళ - స్వాములవారు ॥తం
పుష్పజలపూర్ణ - పూతశంఖము ॥తం
న్యాదశ ప్రణవ - మంత్రములతో ॥తం
పఠిమంత్రించి - శిరముపైన ॥తం
తన హస్తమును - నిల్పి దర్భలతో ॥తం
ఓం బ్రహ్మశాంతిః - విష్ణుః శాంతిః ॥తం
రుద్రశాంతియు - శాంతి మంత్రములు ॥తం
పఠియించి - శిరమున గురువు ॥తం
శిష్యు హృదయమున - హస్తము నిల్పి
హృదయాలంబన - మొనర్చి ॥తం
శిష్యుని కుడిచెవిలో - చెప్పి
తంధానా-తంధాన-తందన

చెల్లి,, అయితే యిప్పుడు చెప్పినదంతా ఏమిటి!

అక్క,, ఏమిటా మద్గురుదేవులు గురుముఖమునుండి గాయత్రి మంత్రముయొక్క తురీయ పాదమును గ్రహించి గాయత్రిని, వ్యాహృతులను ప్రణవ మందును ప్రవేశ మొనర్చి వీన్నిట ప్రణవమయ రూపునిగ పంమా

త్మను ధ్యానించి అపరసూర్యుడే కాగ ప్రకాశించెను. తరువాత సూర్యనారాయణుల యానతిని తమ శిష్యుడ్నైతిననే చేతితో జలమును విడచిరి. తరువాత గురుదేవులు శిష్యులైన మద్గురుదేవులకు. కాషాయ - కాషాయవస్త్ర-కమండల యోగదండముల నొసగి యుంచగా వేదసమ్మతమైన న్యాదశ ప్రణవమంత్రములతో శంఖజలము పఠిమంత్రించి దర్భలతో శంఖజలమును బ్రహ్మ, విష్ణు, రుద్రశాంతియుతములగు మంత్రములతో శిష్యుని శిరమున పఠియించి, తమ హస్తమును శిష్యుని హృదయమున నిల్పి హృదయాలంబన మొనర్చి కుడిచెవిలో వేదరహస్యము చెప్పిరట.

చెల్లి,, అయితే కుడిచెవిలో చెప్పినదేమిటి అక్కా!

అక్క,, ఏమిటా నిర్వికల్పసమాధి వలయు బ్రహ్మోపదేశమట. అనంతరము సాంప్రదాయశ్రీ ఆనందగిరియను నామమిడి బ్రహ్మవిద్యను లోకమున ప్రచారము చేయవలెను అను తమ ఆశయము సదాస్ఫూర్తి యుండుటకు విద్యాప్రకాశ అనుదానిని ముందిడి విద్యాప్రకాశానందగిరి అని నామకరణ మొనర్చి గురుదేవులగు ఆనందగిరి యను శ్రీమలయాళ స్వాములవారు వారిని (విద్యాప్రకాశానందగిరిని)

ఆసనముపై కూర్చుండ జేసి పుష్పమాలాలంకృతుని జేసి నమస్కారము చేసిరట. అంతట గురుదేవులు వారికి మతస్థాపన మొనర్చుట, సన్న్యాసము యిచ్చుట ఉపదేశముల నొసగుట మొదలగు సర్వాధికారములను ఆ సభయందు యిచ్చిరట. అప్పుడు మద్గురుదేవులు తమ గురుదేవునకు భక్తి పురస్సరముగా సాష్టాంగవందన మాచరించి పాద పూజ చేసి తమ కృతజ్ఞతను వెల్లడించిరట. పిదప గురుదేవులు యోగపట్టము నిచ్చుటతో సన్న్యాస క్రతువు సమాప్తమాయెను. యిది యిట్లుండ శ్రీ మలయాళస్వాములవారి సన్న్యాస స్వీకార సందర్భమున వారికి సన్న్యాస మొసంగిన శ్రీ శంకరానంద స్వాములవారు తమ స్వహస్తములతో తయారుచేసిన కమండలమును వారికి నొసంగిరట. దానిని మద్గురుదేవులు సన్న్యాస దీక్షా సమయమున ఆ కమండలము చరిత్రను చెప్పి మా గురువుగారు యిచ్చిన దీనిని మీకు యిచ్చుచున్నాను అని చెప్పి శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు మద్గురుదేవుల కిచ్చిరట. యిది పరంపరకు ముఖ్య చిహ్నముగా మద్గురుదేవులు జాగ్రత్తపరచియుంచినారట.

రగడ,, తంధానా-తంధాన-తంధన

యిట్లు కొంతకాల - మిట్లు జరుగగా ||తం
మద్గురుదేవుల - మనమున కల్పన ||తం
ఆశ్రమమును - స్థాపించాలని ||తం
దగ్గరమున్న - దక్షిణకాశీ ||తం
శ్రీ కాళహస్తి - సువర్ణముఖినా ||తం
శ్రీశుకబ్రహ్మ - ఆశ్రమంబును ||తం
ఆశ్రమమును - స్థాపించెను - మద్గురు
ఆశయమునన్ - తందాన-తందాన-తందన

చెల్లి,, అయితే మద్గురుదేవులు శ్రీశుకబ్రహ్మ ఆశ్రమమును యెప్పుడు స్థాపించిరంటివి !

అక్క,, యెప్పుడా 1950 సంవత్సరమున జనవరి 20 తారీకున విరోధినామ సంవత్సర మాఘ శుద్ధ విదియ రోజున ప్రాతఃకాలము 4 గంటలకు శ్రీవారి గురుదేవులగు శ్రీశ్రీ మలయాళ స్వాములవారు తమ అమృత హస్తములతో ఆశ్రమ ప్రారంభోత్సవము చేసిరి. యిప్పుడక్కడ భక్తుల సహాకారముచే పూజా మందిరము భోజనశాల అతిథుల మందిరములు దీన లకు ఉచిత వైద్యశాల మొదలైనవి గలిగి సకల సౌకర్యములతో కూడి సదా భక్తజనులతో కళకళ లాడుచుండును. ఇది యిట్లుయుండగా మద్గురుదేవు

లకు హరిద్వారములో నదిలో దొరికిన నాగరలిపి అనగా సంస్కృతభాషలోనున్న భగవద్గీతను ప్రచారము చేయుట తన జీవితాశయముగా భావించి దేశము నలుమూలలలో ఒక గ్రామము ఒక అధ్యాయము చొప్పున 18 రోజులు ఒక్కొక్క ప్రాంతములో గీతా యజ్ఞము చేయుచూ, పండిత పామరులకు తెలియునట్లుగా సరళమైన బోధ చేయుచున్నారు

చెల్లి,, అట్లానా !

అక్క,, అవును

చెల్లి,, ఆ ప్రదేశము లెవ్వియో కాస్త వివరించుము.

అక్క,, ఇదిగో విను.

తగడ,, భగవంతి భాయి - సోదరి - మేల్ భగవానోయి సహోదరి

బెంగుళూరు — మైసూరుయూ సై
కోలారాయు — కొల్లేగాల్ సై
కడ్గపూరు - మద్రాసుయూ సై
చిత్తూరు — బళ్ళారియూ సై
గ్రొద్దుటూరు — నెల్లూరుయూ
విజయవాడ తెనాలియూ సై సై
గుంటూరు — నరసరావుపేటయూ సై

బందరు - ఏలూరుయూ సై
కాకినాడ - విజయనగరమూ సై
హైదరబాదు - షిర్డీ భగవంతి సై
విశాఖపట్నం - ఢిల్లీ సై
మాజివికుయును - పూరిలో సై
గీతాయజ్ఞము — జరిగెను సై
పరిపర జనాలు — ప్రజలకు సై
గీత ప్రబోధలు — చేసిరి సై
హృదయజ్యోతి — వెలిగించారా-
భగవంతి భాయి సోదరి - మేల్ భగవానోయి సహోదరి

చెల్లి,, అయితే యిన్ని ప్రదేశాలలో యిన్ని కాలాలా లగా మద్గురుదేవులు గీతాయజ్ఞముచేసి బోధలు చేశారన్నమాట.

అక్క,, ఆ మారేమనుకున్నావు.

చెల్లి,, అయితే అక్కా యీ స్వామిజీ, జీవిత చరిత్ర వారి సాధనలు, యింకా గ్రంథ రచనలు గీతాయజ్ఞములు, బోధ ప్రచారములు యివి అన్నియూ నీకు తెట్లు తెలుసును !

అక్క,, ఎట్లు తెలుసునా విను మన స్వామీజీ యిట్లు గీతాయజ్ఞములు, బోధ ప్రచారములు దేశము నలు

మూలలా చేయుట మన నూతవీడు పురప్రజలు తెలుస్కొని గీతా యజ్ఞము మన గ్రామమున చేసిన బాగుండునని ఉత్సాహవంతులై స్వామీజీకి తమ అభిప్రాయమును తెలియజేసి వారిని ఆహ్వానించగా దానికి స్వామీజీ అంగీకరించిరి. సద్గురుదేవులు నూతవీడులో గీతాయజ్ఞము చేయుచూ ది. 28-1-71 నుండి ది. 11-3-71 వరకు జరిగిన యీ గీతా యజ్ఞము 50 గీతా యజ్ఞము అని తెలియజేసిరి. ఆ యజ్ఞములో సద్గురుదేవులు బోధలు పండితులకే కాక పామరులకు కూడ అర్థమగు రీతిగా నుండి ఆర్తికేమును తెలుసుకొను మనో నేత్రములు తెరువగల గీతామృతమును వర్షించెడివి యీ ఆధ్యాత్మిక ప్రబోధలు ప్రజానీకాన్ని విశేషంగా ఆకర్షించెడివి. యీ ఆధ్యాత్మిక విజ్ఞానబోధ మొట్టు చేసెడివారనగా యీ 18 రోజులు ఉదయం రోజుకొక అధ్యాయం గీతా పారాయణ పఠికులెల్లరతో చేయించెడివారు

శిష్య,, అయితే అక్కడ పారాయణ చేయించెడివా రెవరంటివి ?

అర్జు,, మొదట యిదుగో విను చెప్తాను.

రగడ,, తంధానా — తంధాన - తంధన.

సాధుమూర్తికి - సత్శిష్యుండు ||తం
విజ్ఞానమయుండు — సాధువు యోగీశ్వర్ |తం
ప్రాతఃకాల - ప్రార్థనలందు |తం
పఠికులతోను - సమిష్టిగాను |తం
ప్రార్థనా — పారాయణలందు |తం
భక్తులతోను — పఠించుచునూ |తం
ఆత్మీయుండు - ఆ యోగీశ్వర్ |తం
ఆధ్యాత్మిక - ఆమోదకుండు |తం
ఆశ్రమా - అభివృద్ధిగోరకై
సంపాదకి — బోధకుండు |తం
శాంతియుతుడు - సత్యవాది |తం
సంగరహితుడా — సాధు సేవకుండూ |తం
తంధానా — తంధాన - తంధన.

శిష్య,, అయితే ఆకా ఎవరు మొదరంటివి !

అర్జు,, మొదట యీయన స్వామీజీ ప్రియ శిష్యులైన యోగీశ్వర్ స్వామీజీ అనుగ్రహాదులలో అణకువగా మెలగుచు గురుసేవయందు నిమగ్నమతిగా మెలగుచు స్వామీజీచే జరుగు గీతా యజ్ఞములలో పవిత్రమైన భగవద్వాణి యగు యీ భగవద్గీతను తాను ముందు

పఠించి తరువాత ఆత్మజిజ్ఞాసులైన సోదర, సోదరీ మణులచే పఠించి తరింపజేయుచుందును. ఇది యిట్లుండగా గీతాపారాయణ అనంతరము సద్గురు దేవులు భక్తులకు యోగవాసిష్ఠము బోధించెడివారు అట్టి సమయమున నా మనంబున సద్గురువులలో కడపారగు కారణ పరమగురువు అను దానికి సరియగువారు వీరే యని తన్మయమైంది నా అభి ప్రాయము గురుదేవులకు తెలియపరచగా పరమ దయాళువులగు గురుదేవులు ద్విజత్వమును ప్రసా దించిరి. అదియునుగాక సద్గురుదేవులు శిష్యులగు ఆత్మీయసోదరులగు బ్రహ్మచారి గోపాల్ గారు రచించిన సద్గురుదేవుల జీవితచరిత్రను చదువగాన సద్గురుదేవుల అనుగ్రహమున యీచరిత్ర కొసలు కని చెప్పడమైనది.

చెల్లి॥ అట్లానా. తరువాత

అక్క॥ యిదుగో విను.

రగడ॥ తంధానా-తంధాన-తంధన

శుకబ్రహ్మర్షివలె - శుకమహాసిద్ధ ॥తం
అసంగానందుడు - ఆత్మప్రియశిష్యులు ॥తం
వేదాంతమును - యోగవాసిష్ఠము ॥తం

గీత ప్రబోధలు - చేయు సద్గురు ॥తం
వేదఅనుష్ఠాన - వేదాంతభేరి ॥తం
నగాపపత్రికా - వ్యవస్థాపకులు ॥తం
పరమహంస - పరివ్రాజకాచార్య ॥తం
ఆంధ్రదేశమున - అఖిల ప్రాంతములు ॥తం
గీత ప్రబోధలు - త్యాగి తత్వములు ॥తం
పాట చేయుచు పాట - సద్గురుదేవా ॥తం
యోగ్యైయున - గీతాయజ్ఞము ॥తం
మణిపిటీపుర - గీతాయజ్ఞమే ॥తం
ప్రొందయుత్యోకిమై నెగ్గెను సద్గురు ॥తం
కర్మరహితముకు - కారణ యొసగి ॥తం
సద్గురుదేవా - మాకి బాపోహము ॥తం
ధరలోయాదర - దాసులమయ్యా ॥తం
పతి సుతులందరు - పావనమయియు ॥తం
నీ కల్పనచే - నీ చరిత్రమును ॥తం
వినయముగా - సద్గురుదేవులకు - యీకృతి సర్పింతు
తంధానా - తంధాన - తంధన

చెల్లి॥ అక్కా పూరిగా స్వామి జీవితకథ నీకు తెలిసినంత చెప్పా అన్నా కాని యింత కథ ఉన్నదని అనుకోలేదు. యీ దివ్యమైన కథ శ్రవణముచే నేనెంతో ధన్యురాలను.

(పాట) ఏరువాకా అను మాదిరి

మోక్షద్వారము చేరాలంటే - మోని స్వరూపం
చూడాలంటే - దేహము ముక్తి పొందాలంటే
శుకబ్రహ్మశ్రీం చూడాలోయ్ - శివ - ఓ శివా

(1) మానసేంద్రియములు మనో యోగమని - బుద్ధేం
ద్రియములు పరమ శోకమని - చిత్తహంకారము
కు చలనరహితమని-సంకల్పాని స్వస్తి చెప్పాలోయ్ ॥శివ॥

(2) కామక్రోధములు కారణములు – లోభ మోహ
మైకాదికములను – మదమాత్సర్య ములను
ఘటలను – భక్తి గొడ్డలితో ఛేదించుచును. ॥శివ॥

(3) కలలో సిరులను కమ్మలగనిన కోటీశ్వరులను
కాటికెల్లా తులసిపూసలను మెడలో దాల్చి
కరముల చిరుతల భజనలు చేయుచు ॥శివ॥

(4) అంతా నాదని ఆశల అంతో యింతో యింత
కు మెంతో - అంతరంగమున విద్యానందుని
అడిగి తెలుసుకో సత్యం శివా ॥శి ఓ॥
మోక్షద్వారం చేరాలంటె

చెల్లి,, నీవు చెప్పినదంతా నిజమే అక్కా యీ రోజు
ఎంతో పుణ్యకథా శ్రవణము.

అక్క,, ఆ ఆనందములో స్వామికి హారతి యిద్దామా!

చెల్లి,, అలాగే.

పాట

మంగళహారతి - జయజయ శ్రీరామా అను మాదిరి

జయజయ మంగళము – మునివరా శుభకర
మంగళము ॥జయ॥

(1) నైష్ఠిక బ్రహ్మచర్య వ్రతమును భూని- యిహమూ ని
త్యమని యెరుకపరచిన ॥జయ జయ॥

(2) త్రిగుణాతీత - త్రిభువననేత - కామసంకల్ప
వివర్జితాయ ॥జయ॥

(3) చలనారహిత - అచల స్వరూపా – శాంతస్వభావ
చైతన్యరూపా ॥జయ॥

(4) యోగానియమా - ఆసన ప్రాణా యోగామునకు
శుభకరమంగళము ॥జయ॥

(5) ప్రత్యాహారము - దవిలిన తంత్రి - ధారణ గావల
ధ్యానపరాయణ ॥జయ॥

(6) మాయే ప్రమిదము మనసే వస్త్రము- బుద్ధే ఘృతము
జ్ఞానమే హారతి ॥జయ॥

(7) ధారుణి మలయాళ దేశము కృష్ణే - శుకబ్రహ్మశ్రీం
విద్యాప్రకాశ ॥జయ॥

శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి

అష్టోత్తర — శతనామావళి

ఓం ప్రణవస్వరూపాయ నమః
ఓం ఆనందనిలయాయ నమః
ఓం నిరాకారాయ నమః
ఓం విద్యాప్రకాశాయ నమః
ఓం ఆనందగిరయే నమః
ఓం శుకబ్రహ్మాశ్రమస్థాపకాయ నమః
ఓం అసంగానందాయ శిష్యాయ నమః
ఓం గీతామృతాయ నమః
ఓం గీతామకరంద రచయితే నమః
ఓం ఇంద్రియాతీతాయ నమః
ఓం నిస్సంగాయ నమః
ఓం మందస్మితవదనారవిందాయ నమః
ఓం ఇహరాగ వర్జితాయ నమః
ఓం వేదవేద్యాయ నమః

ఓం ఏకాంత ప్రియాయ నమః
ఓం అజ్ఞానధ్వాంతదళన భాస్కరాయ నమః
ఓం అఖండతేజాయ నమః
ఓం అద్భుత చరితాయ నమః
ఓం అతీతాయ నమః
ఓం మహానుభావాయ నమః
ఓం గీతాయజ్ఞ స్థాపకాయ నమః
ఓం ఈషణ త్రయాతీతా యనమః
ఓం త్రిగుణ వర్జితాయ నమః
ఓం శాంతస్వరూపాయ నమః
ఓం స్థిత ప్రజ్ఞాలక్షణాయ నమః
ఓం లోకహితాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం భక్తజన ప్రియాయ నమః
ఓం ఆనందస్వరూపాయ నమః
ఓం దారుణ సంసారభయ నాశకాయ నమః
ఓం సనాతన వేదాంతాయ నమః
ఓం జ్ఞానసభాధ్యక్షాయ నమః
ఓం నిగ్రహాయ నమః

ఓం అనుగ్రహాయ నమః
ఓం పరిపూర్ణాయ నమః
ఓం అచంచలాయ నమః
ఓం ఆత్మసన్న్యాసినే నమః
ఓం శ్రీమల్ పరమహంసాయ నమః
ఓం లోకసంచారిణే నమః
ఓం సాత్వికాయ నమః
ఓం సర్వాత్మనే నమః
ఓం యోగాచార్యాయ నమః
ఓం అప్రమేయాయ నమః
ఓం పరమ పురుషాయ నమః
ఓం అవిద్యాంధవాయ నమః
ఓం అనాథరక్షకాయ నమః
ఓం దయామయాయ నమః
ఓం జరామరణ వర్జితాయ నమః
ఓం ఆపన్నాశ ప్రీతకాయ నమః
ఓం పండితాయ నమః
ఓం బంధమోచకాయ నమః
ఓం శుద్ధమానసాయ నమః
ఓం నిరాడంబరాయ నమః

ఓం ధర్మసంస్థాపకాయ నమః
ఓం లోకోరాధ్యాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం జ్ఞానప్రదాయినే నమః
ఓం నిరభిమానాయ నమః
ఓం ముక్తిప్రదాయ నమః
ఓం శరణాగతవత్సలాయ నమః
ఓం సత్యసంకల్పాయ నమః
ఓం సర్వభూతనిలయాయ నమః
ఓం లోకహితాయ నమః
ఓం జితేంద్రియాయ నమః
ఓం భవతరణాయ నమః
ఓం కాషాయాంబరధరాయ నమః
ఓం ఉపదేశకరాయ నమః
ఓం మునివంద్యాయ నమః
ఓం షోడశకళాతీతాయ నమః
ఓం సంకల్ప వికల్ప రహితాయ నమః
ఓం మహాత్మనే నమః
ఓం జ్ఞాననేత్రాయ నమః

ఓం ఆనందాత్మనే నమః

ఓం తత్త్వబోధకాయ నమః

ఓం నిర్మలాయ నమః

ఓం శివకారుణ్యాయ నమః

ఓం గీతాప్రచారాయ నమః

ఓం శుభాయ నమః

ఓం శుద్ధసంకల్పాయ నమః

ఓం నిరహంకారాయ నమః

ఓం ప్రేమస్వరూపాయ నమః

ఓం సమష్టితత్త్వాయ నమః

ఓం వ్యష్టితత్త్వరహితాయ నమః

ఓం నిస్వార్థాయ నమః

ఓం అఖండతత్త్వాయ నమః

ఓం కామరహితాయ నమః

ఓం అభేదదర్శినే నమః

ఓం సాత్త్వికాయ నమః

ఓం అభయాయ నమః

ఓం ధన్యాయ నమః

ఓం విషయవర్జితాయ నమః

ఓం విరాగమూర్తయే నమః

ఓం మననశీలాయ నమః

ఓం జ్ఞానయోగినే నమః

ఓం భక్తియోగినే నమః

ఓం ధ్యానయోగినే నమః

ఓం కర్మయోగినే నమః

ఓం ఋషిరూపాయ నమః

ఓం పరమహంస స్వరూపాయ నమః

ఓం సత్యాగ్రహసంచారిణే నమః

ఓం త్రిపుటిరహితాయ నమః

ఓం నిర్గుణాయ నమః

ఓం ఓంకారాయ నమః

ఓం ప్రణవార్థాయ నమః

ఓం తుర్యాతీతాయ నమః

ఓం సహస్రార నిలయాయ నమః

ఓం నిత్యాద్వైతస్వరూపాయ నమః

ఓం అస్మద్ గురవే నమః

అష్టోత్తర శతనామావళి సంపూర్ణము

శ్లో॥ ఓం॥ మంగళమ్ - గురుదేవాయ
భవదుఃఖాపహారిణే
సద్గురు విద్యా ప్రకాశాయ
ముక్తి ధాత్రేషు మంగళమ్

శ్లో॥ ఓం॥ ఓంకార బిందు సంయుక్తమ్
నిత్యం ధ్యాయంతి యోగినః
కామదం మోక్షదం చైవ
ఓంకార దేవా నమోనమో

శ్లో॥ ఓం యదక్షర పదభ్రష్టం-మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవా గురుదేవా నమోఽస్తుతే
ఓమ్ సర్వేషాం స్వస్తిర్భవతు
ఓమ్ సర్వేషాం శాన్తిర్భవతు
ఓమ్ సర్వేషాం పూర్ణంభవతు
ఓమ్ శాంతిః శాంతిః శాంతిః
ఓం సహనావవతు - సహనౌభునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై

48 Re